ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 04 డిసెంబరు, 2024 | పేజీలు :7

## రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రతిభ


మెయిన్‌లో...

# కాంగ్రెస్ ఏడాది పాలనలో అద్భుత విజయాలు

### రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/పెద్దపల్లి-గోదావరిఖని:** కాంగ్రెస్ ఏడాది పాలనలో అద్భుత విజయాలు సాధించామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేసి తీరుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం పెద్దపల్లిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు, మక్కన్ సింగ్ రాజ్‌ఠాకూర్‌లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రూ.23 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జిల్లాలో 60,619 మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. సీఎం సభలో 500 మందికి సింగరేణి ఉద్యోగాల నియమాకాలు, గ్రూప్4, ఇతర ఉద్యోగాలకు ఎంపికైన 8,500 మందికి సీఎం ఎ.రేవంత్‌రెడ్డి నియమాక పత్రాలు అందజేయనున్నారన్నారు. బుధవారం పెద్దపల్లిలో జరిగే ముఖ్యమంత్రి సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై సీఎం ప్రకటన చేస్తారని, ప్రాజెక్టు సర్వే కోసం నిధులు కేటాయిస్తారన్నారు. పెద్దపల్లిలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు ప్రకటన చేయనున్నారన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, జిల్లా కేంద్రంలో రూ.5 కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణం, రామగుండం నియోజకవర్గంలో రూ.60 కోట్లతో చేపట్టే రోడ్డు నిర్మాణాలకు, మంథనిలో పెండింగ్ రోడ్ల పూర్తికి, రూ.10 కోట్లతో అంతర్గాం, మంథని గంగపురి, పోతారంలలో 33/11 కెవీ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపాలిటీల పరిధిలో రూ.51 కోట్లతో అభివృద్ధి పనులకు, ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద రూ.80 కోట్లతో మానేరు నదిపై హైలెవల్ వంతెన, రూ.5 కోట్లతో హుస్సేన్‌మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణాలకు, రూ.25 కోట్లతో కాల్వశ్రీరాంపూర్ నుంచి మోట్లపల్లి వరకు, రూ.7 కోట్లతో పీడబ్ల్యు రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు, రూ.6 కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు, రూ.12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా, పెద్దపల్లిలో 50 పడకల ఆస్పత్రిని 150 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తారని, గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం, పెద్దపల్లి జిల్లాలో నూతనంగా మంజూరైన 4 పోలీస్‌స్టేషన్లకు, జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తారన్నారు. అంతర్గాం మండలం బ్రహ్మణపల్లిలో బండలవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పూర్తికి చర్యలు చేపడ్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పొరేషన్ల ఛైర్మన్లు జనక్ ప్రసాద్, ప్రకాశ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాశ్‌రావు, నాయకులు ఊట్ల వరప్రసాద్, బిషనవేని సురేష్‌గౌడ్, బండారి రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, మస్రత్, సర్వర్ పాషా, ముడుసు సాంబరెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్‌లు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమం దిశగా ప్రత్యేక చర్యలు



### కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/మంచిర్యాల:** దివ్యాంగుల సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణితో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దివ్యాంగుల పరిరక్షణ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, దివ్యాంగులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ ఏర్పాటుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల సమస్యలపై ఆన్లైన్లో ఉన్న నంబర్కు వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసినట్లయితే పరిష్కారంపై ప్రత్యేక దృష్టి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్థం ట్రై సైకిళ్ళు అందించడం జరుగుతుందని తెలిపారు. సంకల్పం, మనోధైర్యంతో ముందుకు సాగాలని, అన్ని రంగాలలో దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించడం జరిగిందనని, దివ్యాంగులు అందరితో సమానంగా రాణించవచ్చని, ప్రభుత్వం ఆ దిశగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. దివ్యాంగులుగా సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండి ఎన్నో సేవలు అందిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, ఎస్.సి. అభివృద్ధి శాఖ అధికారి రవీందర్రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి గణపతి, సంబంధిత శాఖల అధికారులు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వల్లే అప్పుల పాలయ్యాం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే రాష్ట్రం అప్పుల పాలయ్యిందని, అ అప్పులకు కట్టాల్సిన వడ్డీలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి భారంగా మారిందని, అప్పులకు వడ్డీలు తాము కడుతూనే తాము ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తున్నామని మాజీ మంత్రి, బోధన్ ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని బ్రహ్మణ పల్లి గ్రామంలో రూ. 20లక్షల ఎన్నార్ ఈజీఎస్ నిధులతో నిర్మించే గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. అలాగే గ్రామంలో 3లక్షల నిధులతో మొరం రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తుందని, రాష్ట్రంలో రైతులకు 21వేల కోట్ల రుణమాఫీ చేసిందని అన్నారు. అలాగే ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పామని ఆ హామీ సైతం నెరవేర్చామని, అంతేగాకుండా రెండో పంటకు సైతం బోనస్ ఇస్తామని అన్నారు. అయితే రైతులు పంట మార్పిడి వ్యవసాయాన్ని అవలంభించాలని అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే షుగర్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని, తాము అధికారంలోకి రాగానే తిరిగి వాటిని తెరిచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. రైతులు చెరుకును పండించేందుకు ముందుకు వస్తే ఫ్యాక్టరీ ప్రారంభం చేయడానికి సులభం అవుతుందన్నారు. అలాగే పాఠశాలలో విద్యార్థులు 75శాతం మార్కులు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, జైతాపూర్ సొసైటీ ఛైర్మన్ నారాయణ, గ్రామ మాజీ ఎంపీటీసీ ప్రమీల, మాజీ సర్పంచ్ కోసిగ సాయిలు, పార్టీ నాయకులు నాగేశ్వర్ రావు, మానపురం సాయిలు, బొబ్బిలి శ్రీనివాస్, ఈరంటి లింగం, ఆనంద్ రెడ్డి, గంగా శంకర్, జహీర్, హన్మంత్ రెడ్డి, రాధాకిషన్ గౌడ్, జహీర్, పరిగె సాయిలు, ఏజాజ్, సంజీవ్, ఎల్లయ్య యాదవ్, శంకర్ నాయుడు, తహసీల్దార్ ధన్వాల్ పాల్గొన్నారు.



## ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి

### మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:**అంగవైకల్యం ఉందని అధైర్య పడకుండా దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు నడవాలని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం బుగ్గారం మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఐ ఈ ఆర్ పి సమత ఆధ్వర్యంలో వివిధ రకాల ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం ఎ ం ఇఒమాట్లాడుతూ అంగవైకల్యాన్నిజయి ంచి ఎన్నో అద్భుత విజయాలు సాధించిన వారిని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉ న్న త శిఖరాల అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం జడ్పిహెచ్ఎస్ ఇన్చార్జ్ప్రధానోపాధ్యాయుశ్రీనివాస్, ఎం ఐ ఎస్రాజేష్,సిసిఓహరిత,దివ్యాంగులతల్లి దండ్రులుపాల్గొన్నా రు.

## పాస్టర్స్ కమిటీ అధ్యక్షుడిగా సెల్వాన్

### అసోసియేషన్ చైర్మన్‌గా జీవరత్నం

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల నియోజకవర్గ పాస్టర్స్ ,ఇవాంజలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్నీ సభ్యులు ఎనుకున్నారు. మంగళవారం జగిత్యాల సిఎస్ఐ కమ్యూనిటీ హల్ లో ఓటింగ్ నిర్వహించి ఎన్నుకున్నట్లు పాస్టర్ తిమోతి జయరాజు తెలిపారు. అసోసియేషన్ కి చైర్మన్ గా డాక్టర్ జీవరత్నం వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. జగిత్యాల నియోజకవర్గం అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా సెల్వాన్,ప్రధాన కార్యదర్శి గా కాళేబు,ఉపాధ్యక్షుడిగా జోసెఫ్,జయింట్ సెక్రటరీ రాకేష్, కోశాధికారిగా సంతోష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సమూయేలు,కమిటీ సభ్యులు అబ్రాహాము, హానోకు, రాజ్ కుమార్ లు ఎన్నికయ్యారు..చీఫ్అడ్వైజర్స్‌గా మోషేస ంజీవ్, స్వామిలుఎన్నికైనట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన నాయకులకుఅ సోసియేషన్ నాయకులు అభినందించా రు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోనీజగిత్యాల అర్బన్ ,రూరల్, రాయికల్ పాస్టర్స్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ పంపిణీ

**ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి:**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని రే కుర్తిలోని ప్రభుత్వ అంధుల, బధిర ఆశ్రమ పా ఠశాల విధ్యార్థులకు జిల్లా కలెక్టర్ పమేలా స త్పతి షూ, సాక్సులు అందజేశారు. రేకుర్తిలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పా టు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ విధ్యార్థులకు ఏమైనా అవసరాలు ంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పాఠశాలకు ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలంటే కల్పిస్తామన్నారు. ఈ సంధర్భంగా అం ధ, బధిర విధ్యార్థులు ఆలపించిన గే యాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీల్లో గెలుపొందిన విధ్యార్థులకు కలెక్టర్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. కా ర్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ ప్రఫు ల్ దేశా య్, అం ధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ నర్మ, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు

# ఏడాది పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

### కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు




**ప్రజాపక్షం/బాన్సువాడ:**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనలోఅన్ని వర్గాల సంక్షేమముతో పాటు రైతాంగాన్ని బలోపేతం చేసిందని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. మంగళవారం బాన్సువాడ మునిసిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలను సబ్ కలెక్టర్ కిరణ్మయి, మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయం నుండి తాడ్కోల్ చౌరస్తా వరకు మహిళలు, ప్రజలు విద్యార్థులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు అనేకసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు, సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ధర కల్పించిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, గృహ విద్యుత్ ద్వారా ఉచిత విద్యుత్ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రజలకు 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించిందన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు, వ్యక్తిగత శుభ్రత పాటించాలని స్వచ్ఛ బాన్సువాడగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాలేక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మోసిన్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నార్ల సురేష్ గుప్తా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు లింగమేశ్వర్, మునిసిపల్ అధికారులు తుల శ్రీనివాస్, నాయకులు గుడాల నాగేశ్, షహెబ్, ఏజాస్, అజీమ్, కొట్టం గంగాధర్, బాబా, రహిస్, మన్నన్, కమురుద్దీన్, గంగాధర్, కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**ప్రజాపక్షం /రెబ్బెన:**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటన అమలు చేయాలని లేని యెడల పోరాటాలు చేస్తామని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం రెబ్బెన మండల కేంద్రం లోని ఆటో డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలులో భాగంగా ఆటో, మోటార్, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును వెంటనే అమలు చేయాలని, ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 12 వేలు ఇవ్వాలని, నిరుపేద ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ఆటో యజమానుల, డ్రైవర్లతో కలిసి ర్యాలీ చేపట్టడం జరుగుతుందని, ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వలన ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం తక్షణమే ఆటో కార్మికులకు న్యాయం చేసి ఆటో డ్రైవర్ కుటుంబాలు ఆత్మహత్య చేసుకోకుండా చూడాలని కోరారు. మహిళల ఉచిత ప్రయాణంకు తాము వ్యతిరేకం కాదని, తమ పొట్ట కొట్టడం కూడా సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాలు ఇవ్వాలని, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వ భరించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ చట్టాన్ని రద్దు చేయాలని, ఆటో డ్రైవర్ల అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, 55 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు 6000 పెన్షన్ మంజూరు చేయాలని, యాక్సిడెంట్ మరణానికి పది లక్షల నష్టపరిహారం, సహజ మరణానికి 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, డ్రైవర్ల అందరికీ ప్రభుత్వం యూనిఫారం ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 7న జరిగే ఆటో బంద్ కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు బొంగు నర్సింగరావు, రాజా గౌడ్, వెంకటేశ్వర గౌడ్, కిషోర్, మహేష్, నారాయణ, జగన్, శ్రవణ్, రవి, శ్యామ్, ప్రసాద్, మల్లేష్, మోహన్, చోటు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం శరీరానికే కానీ మనస్సుకు కాదు

### మండల విద్యాధికారి అంజయ్య

**ప్రజాపక్షం/తిర్యాని:**అంగవైకల్యం శరీరానికే కాని మనస్సుకు కాదని తిర్యాని మండల విద్యాధికారి కె అంజయ్య పేర్కొన్నారు. మంగళవారం తిర్యాని భవిత కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒ అంజయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు క్తే అంగవైకల్యం ఎక్కడ అడ్డురాకుండా జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ప్రపంచంలో దివ్యాంగులు ఎన్నో అద్భుతాలను సాధించారని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పరిస్థితిని చూసి బాధ పడకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నారు. దివ్యాంగులైన విద్యార్థుల



కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దివ్యాంగులను చిన్న చూపు చూడకుండా వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కాగా జడ్పి పాఠశాల ఉపాధ్యాయురాలు మంజుల తన స్వంత ఖర్చులతో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఐఇఆర్పిలు సుమన్, కుమార్, ఉపాద్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**ప్రజాపక్షం/మందమర్రి :**దివ్యాంగుల్లోని శక్తిని వెలికి తీసి ప్రోత్సహించడం అభినందనీయమని, వారిని మానసికంగా ప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్న ఉపాధ్యాయుల శ్రమ వెలకట్టలేనిదని మందమర్రి ఏరియా జిఎం జి. దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మందమర్రి పట్టణం లోని సింగరేణి పాఠశాల మైదానంలో మనోవికాస్ స్కూల్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జిఎం హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు పడుతున్న శ్రమ గొప్పదని, దివ్యాంగుల ఎదుగుదలకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, ఆయాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంగవైకల్యం శరీరానికే కానీ మనస్సుకు కాదని, దివ్యాంగులు మానసికంగా దృఢంగా ఉండి చదువుల్లో ఆటల్లో రాణించాలన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్. డివైపిఎం ఎండి. ఆసిఫ్, మనోవికాస్ స్పెషల్ స్కూల్ ఇన్చార్జి టి.సురేఖ, పేరెంట్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ టి.రాజలింగు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడాది పాలన వైఫల్యాలపై 5న బైంసాలో నిరసన సభ

**ప్రజాపక్షం/బైంసా:**కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో ఈ నెల 5న బైంసా లో జరిగే నిరసన సభను జయప్రదం చేయాలని బిజెపి ప్రోగ్రాం కమిటీ ముధోల్ నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు పిలుపునిచ్చారు.మంగళవారం కుంటాల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఛార్జ్ షీట్ ను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు..ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు అబద్దాలు,66 మోసాలు చేసిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్,నారాయణ,చిన్నన్‌రావ్,కె.రమణారావ్,గోవర్ధన్,పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### మున్సిపల్ కమిషనర్ గాదే రాజు




**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్:**ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరే విధంగా చూడాలని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు ఈ నెల 1 నుండి 9వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా కౌన్సిల్ సభ్యులచే స్థానిక విఠల్ నగర్ చౌరస్తా నుండి రాజీవ్ చౌక్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యాలయ పారిశుద్ధ్య విభాగంలో పనిచేసే కార్మికులలో ఉత్తమ కార్మికులను ఎంపిక చేసి వారిని శాలువాతో సత్కరించారు. మున్సిపల్ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, నూనెలు అందజేశారు. మెప్మా విభాగములో ఎస్‌హెచ్‌జి సంఘాలకు బ్యాంకు లింకేజ్ ప్రొసీడింగ్స్ కాఫీని పంపిణీ చేశారు. మెడికల్ సిబ్బందిచే పారిశుద్ధ్య, కార్యాలయ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చై ర్మన్ సాగర్ రెడ్డి, మేనేజర్, రెవెన్యూ అధికారి సతీష్, కౌన్సిలర్లు, మెప్మా ఆర్పిలు, పారిశుద్ధ్య కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్త మండల పరిషత్‌లు మంజూరు

### భవనాల ఏర్పాటు, సిబ్బంది నియామకం లేటు

**ప్రజాపక్షం / నందిపేట్ :**నిజామాబాద్ జిల్లాలో కొత్తగా మండల పరిషత్‌లు మంజూరు చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇంకా భవనాలు, సిబ్బంది నియమించడమే ఆలస్యం. గత ప్రభుత్వం జిల్లాలో డొంకేశ్వర్, ఆలూరు, పోతంగల్, సాలూర మండలాలను ఏర్పాటు చేసింది. తహసీల్దార్ కార్యాలయాలను మాత్రమే ప్రారంభించింది. ఈ మండలాల్లో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మండల పరిషత్ కార్యాలయాలు మంజూరు చేస్తు ఉత్తర్వులు జారీచేసింది. ఈ కార్యాలయం వల్ల ఎంపిడివో, ఎంపివో, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్, మండల విద్యాధికారి, వ్యవసాయాధికారిల నియామకం జరగవలసి ఉంది. ఈ కార్యాలయాలకు భవనాలు, ఫర్నీచర్ కావాల్సి ఉంది. డొంకేశ్వర్ మండలంలో రెవెన్యూ తప్ప ఏ సమస్య వచ్చినా నందిపేట్ మండల పరిసత్ కార్యాలయానికి వెళ్ళవలసి వచ్చేది, కానీ ఆ సమస్య తీరిపోనుంది. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు తొందరగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మండల ప్రజలు కోరుతున్నారు.

## తప్పిన పెను ప్రమాదం..

**ప్రజాపక్షం/నేరడిగొండ :**నేరడిగొండ మండలంలోని జాతీయ రహదారి 44 పై రోల్ మామడ టోల్ ప్లాజా కూతవేటు దూరంలో నేషనల్ హైవే సిబ్బంది మొక్కల కటింగ్ పనులు జరుపుతుండగా భద్రతకు సంబంధించిన సూచిక బోర్డులు దగ్గరలో కనబడక పోగా ఒకేసారి కంటైనర్ లారీ డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడం వల్ల వెనుక నుండి వస్తున్న అదిలాబాద్ డిపోకు చెందిన బస్సు కంటైనర్ కు గుద్దుకోవడంతో ముందరి అద్దాలు పగిలిపోయయని డ్రైవర్ చాకచక్యంతో అదుపు చేశాడని కండక్టర్ తెలిపారు.ప్రయాణికులు అధిక సంఖ్యలో ఉన్న ఒక చిన్న పాపకు స్వల్ప గాయాలయ్యాయని ప్రథమ చికిత్స కోసం ఎన్ హెచ్ ఎ ఐ అంబులెన్స్ లో హాస్పిటల్ కు తరలించామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రయాణికులు,ఊపిరి పీల్చుకుని పెను ప్రమాదం తప్పిందని అన్నారు.

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

ప్రజాపక్షం/రామగిరి: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రత్నాపూర్ లోని రామగిరి మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం తల్లి దండ్రులకు ఆహాహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ. కొమురయ్య మాట్లాడుతూ దివ్యాంగుల తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. దివ్యాంగులను ప్రోత్సహించినట్లైతే అనేక రంగాలలో రానించగలుగుతారన్నారు. వారిని నిరుత్సాహపరచకుండా వారిలో ప్రతిభను వెలికితీయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల కల్వచర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తూము శోభన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వము ద్వారా అందుతున్నటువంటి ఉపకరణాలు చెవి యంత్రాలు బ్యాటరీ సైకిళ్లు తదితర ఉపకరణాలు, అలాగా ప్రభుత్వం ఇచ్చే అలవెన్సుల గురించి వివరించారు. అలాగే దివ్యాంగత్వం అనేది ఒక అవరోధం కాదు దాన్ని అధిగమించవచ్చని ప్రపంచ మేధావులైన స్టీఫెన్ హాకింగ్, థామస్ లియో ఎడిసన్, హెడెన్ కిల్లర్ లాంటి ప్రముఖుల జీవితాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. వివిధరకాల సలహాలు, సూచనలను



అందజేశారు.తదనంతరము దివ్యాంగులకు క్రీడాపోటీలు నిర్వహించి,గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.కోఆర్డినేటర్ ఈ.రజిత,ఐ.ఈ. ఆర్.పి బి.రజిత, సీ.ఆర్.పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లను తాకిన చెట్ల కొమ్మలు

ప్రజాపక్షం / చందుర్తి: మండలం లోని మల్యాల గ్రామం నుండి మండల కేంద్రానికి వెళ్ళే ప్రధాన రహదారికి ఇరువైపుల ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లను తాకి తరచు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని,వర్షాలు పడినప్పుడు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అవెన్యూప్లాంటేషన్ లో భాగంగా మొక్కలను విద్యుత్ వైర్ల కింద నాటడం వల్లే ప్రతి సారి ఈ సమస్య తలేత్తుందన్నారు.గతంలో ఇలా పెరిగిన చెట్ల కొమ్మలను గ్రామస్తులు తొలగిస్తే విద్యుత్ శాఖ అధికారులు బెదిరించారని,ప్రస్తుతం పెరిగిన చెట్లను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.వెంటనే విద్యుత్ శాఖ అధికారులు కొమ్మలను తొలగించి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు.

## ఉద్యోగ సమస్యల చిట్టాతో మాత్రమే రావలి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : టిఎన్‌జీఓ కార్యక్రమాలకు వచ్చే సభ్యులు శాలువ, బోకేలతో కాకుండా ఉద్యోగ సమస్యల చిట్టాతో మాత్రమే రావలని జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్‌కుమార్ అన్నారు. మంగళవారం టీఎన్‌జీఓ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.
ఈ సమావేశంలో మొదటగా మలిదశ ఉద్యమకారుడు స్వర్గీయ శ్రీకాంత్‌చారి వర్థంతిని పురస్కరించుకుని టీఎన్‌జీఓ జిల్లా కార్యవర్గం రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులను ఉద్యమకారులను స్మరించుకున్నారు. అనంతరం ఎజెండా అంశాలపై వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై సుధీర్ఘంగా చర్చించారు. సమావేశంలో శేఖర్, గంగారాం, శ్రీనివాస్, నారాయణరెడ్డి, నాగరాజు, దినేష్‌బాబు, ప్రసాద్, సుధాకర్, సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ప్రజాపక్షం/ముత్తారం : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను మంగళవారం తెల్లవారుజామున పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సర్వారం గ్రామ శివారులో మైనింగ్ అధికారులు పట్టుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారులు మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్ద రాత్ పల్లి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిఎస్ 22 హెచ్ 9296 ట్రాక్టర్ తో పాటు,టీజీ 22 0309 నెంబర్ గల రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు మైనింగ్ ఎస్ ఆర్ ఓ లు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని మైనింగ్ అధికారులు అన్నారు.

## రైతు ఖాతాల్లోకి బోనస్ డబ్బులు.. రైతుల కంళ్లల్లో ఆనందం

ప్రజాపక్షం/రామగిరి: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు సన్న వడ్లకు క్వింటాలకు 500 బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రామగిరి మండలంలోని రామయ్య పల్లి గ్రామంలోని రైతులు బావు సది కౌలు చేసి పండించిన 25 ఎకారాల సన్న వడ్లు కు మొత్తం మూడు లక్షల 75 వేల బోనస్ అందులో రెండు లక్షల, 30వేలు బోనస్ అకౌంట్ లో జామకావడం జరిగింది. అదే విధంగా శెంకెషి మల్లయ్య మూడు లక్షలు, మరియు లక్ష రుణమాఫీ కూడా కావడం వల్ల మొఖంలో ఆనందం నుపంచుకున్న రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారంగా ఒక్కొక్కటి గా నిలబెట్టకుంది అనడానికి నిదర్శనంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం క్వింట



లూకి రూ..500 బోనస్ డబ్బులు రైతు ఖాతాలోకి జమ కావడంతో గ్రామ రైతులు ముఖ్య మంత్రి సీఎం రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామయ్య పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య,.గ్రామ శాఖ అధ్యక్షులు బావు రాయమల్లు, ఆడెపు శంకర్, కచ్చకాయల కిష్టమూర్తి,ఆరెల్లి మహేందర్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అనుమతిలేని కట్టడాలకు చెక్..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలోని అనుమతులు లేకుండా కొంతమంది పలుచోట్ల కట్టడాలు నిర్మిస్తురనే విషయం తెలుసుకుని మంగళవారం రోజున కార్యదర్శి ప్రవీన్‌కుమార్ నిలుపుదల చేశారు.గ్రామపంచాయితీ తీర్మాణం లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు.సరియైన అనుమతి పత్రాలు లేకుండా ఇంటి నిర్మాణాలను చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీనిపై ఎల్లారెడ్డిపేట మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా చోట,మోట లీడర్ల అండదండలతో నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్థుల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి,ఎంపీడీవో చర్యలు తీసుకోకపోతే స్థానికులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళడానికి సమాయత్తం అవుతున్నారు.దీనిపై ప్రజాపక్షం దినపత్రిక కార్యదర్శికి వివరణ కోరింది.గ్రామపంచాయితీ అనుమతులు ఉంటేనే ఇంటినిర్మాణాలు జరుపడానికి అర్హులుగా పరిగణించ బడతారని ఇష్టానుసారంగా నిర్మాణాలు జరిపి ప్రభుత్వ ఆదాయానికి గండికొడితే చర్యలు తప్పవని అన్నారు.

## అటవీ సంరక్షణ గ్రామస్థుల బాధ్యత...



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: అడవులు అగ్ని ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాచర్ల గొల్లపల్లి ఫారెస్టు సెక్షన్ అధికారి సక్కారం నాయక్ అన్నారు. మండలంలోని గుండారం, తిమ్మాపూర్, బొంగులకింది తండా, దేవుని గుట్టతండా, రాశిగుట్ట తండా గ్రామస్థులకు మంగళవారం అవగాహన కల్పించారు.అడవులు ప్రధానంగా పశువుల కాపర్ల వలన ఇప్పపువ్వుసేకరణ చేసేవాళ్ళు, బీడీచుట్టే, పాదచారుల వలన అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని అన్నారు. అటవీ జంతువులు గ్రామాలలోకి వచ్చే అవకాశం ఉందని పర్యావరణాన్ని నాశనం చేయకుండా కాపాడుకునే భాధ్యత గ్రామస్థుల వద్ద ఉంటుందని పేర్కొన్నారు. స్వచ్ఛమైన గాలి దొరకడం లేదని చెట్లను సంరక్షించుకోవల్సిన అవసరం ప్రతిపౌరునికి ఉంటుందని మాట్లాడారు. ఎవరైన ధ్వంసం చేపినట్లుగా ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిక చేశారు,తిరుపతినాయక్,పలు తండాల వాసులు,గ్రామస్థులు వెంట ఉన్నారు.

## 5న జిల్లాకు బీసీ డెడికేటెడ్ కమీషన్ రాక : కలెక్టర్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: తెలంగాణలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన బీసీ కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర కులసంఘాలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజల నుండి అభిప్రాయ సేకరణ, అభ్యర్థనలు, సలహాలు, అక్షేపణలను స్వీకరించటానికి బీసీ డెడికేటెడ్ కమీషన్ ఈనెల 5న నిజామాబాద్‌కు విచ్చేయనుందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. గురువారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో బీసీ డెడికేటెడ్ కమీషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర్‌రావు, రిటైర్డ్ ఐఏఎస్ సెక్రటరీ బి.సైదులు, ఐఎఫ్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణ జరపనున్నారని తెలిపారు. ఉమ్మడి (నిజామాబాద్, కామారెడ్డి) జిల్లాలోని ఆయా కులాల స్థితిగతులపై డెడికేటెడ్ కమీషన్‌కు వివిధ సంఘాల వారు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చని సూచించారు. అభిప్రాయాలు తెలియజేసే వారు తమ వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, ఆధారాలను సాక్ష్యాలను వారి అభ్యర్థలతో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన..

ప్రజాపక్షం/సారంగాపూర్ : ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు మంగళవారం సారంగాపూర్ మండలం స్వర్ణ గ్రామం ఆశ్రమ బాలిక పాఠశాలలో ఎస్సై శ్రీకాంత్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతే సైబర్ నేరాల బారిన పడినప్పుడు 1930 టోల్ ఫ్రీ నంబర్కు కాల్ చేయాలని సూచించారు.ఆపదలో ఉన్నప్పుడు పోలీస్ సహాయం కోసం డయల్ 100కి ఫోన్ చేయాలన్నారు.షీ టీమ్ పనితీరు గురించి వివరించారు.

## గుండెపోటుతో మృతి

ప్రజాపక్షం /ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన ఉప్పు ఓదెలు గుండెపోటుకు గురై హఠాత్తుగా మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. తెల్లవారుజామున ఓదెలుకు ఛాతి భాగంలో నొప్పిగా వస్తుందని కుటుంబ సభ్యులకు తెలుపగా కుటుంబ సభ్యులు ఓదెలును ఆస్పత్రికి తరలింపు చేసే ప్రయత్నంలోనే మరణించినట్లు వారు తెలిపారు. ఉప్పు ఓదెలు మృతి పట్ల వారి కుటుంబంలో విషాదం నెలకొంది.

## గ్రామపంచాయతీలలో నాలుగో విడత రుణమాఫీ వివరాలు

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముతారం మండల వ్యాప్తంగా ఉన్న రైతులకు నాలుగో విడత లో భాగంగా 175 మంది రైతులకు 16318172 రుణమాఫీ చేయడం జరుగుతుందని,మొత్తం 4 దఫలలో 2894 మంది రైతులకు 227595178 రూపాయలు రుణమాఫీ మొత్తం విడుదల కావడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి అనుష ఒక ప్రకటనలో తెలిపారు. రుణమాఫీకి సంబంధించిన రైతుల వివరాలు లిస్ట్ గ్రామపంచాయతీ నోటీసు బోర్డు లో అతికించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## నేరాల నియంత్రణకే కార్డన్ సర్చ్

ప్రజాపక్షం/పెంచికల్ పేట్ : నేరాల నియంత్రణకే కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్నామని, ప్రజలకు భద్రత కల్పించడమే పోలీసుల బాధ్యత అని ఎస్ఐ కొమురయ్య అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలంలోని అగర్ గూడా గ్రామంలో మంగళవారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకొని అందుకు తగిన విధంగా ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలోకి ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, అసాంఘిక శక్తులకు, అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని అన్నారు. వాహనదారులు సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పులి సంచార నేపథ్యంలో పంట పొలాల్లో పనులకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని, అటవీ శాఖ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. ఆయన వెంట స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పకడ్బందీ ప్రణాళికతో ఫలితాలు

ప్రజాపక్షం/కాగజ్ నగర్ : జిల్లాలోని ఇంటర్మీడియట్ ప్రభుత్వ కళాశాలల్లో పకడ్బందీ ప్రణాళికతో అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా అధ్యాపకులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి కళ్యాణి అన్నారు. మంగళవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫలితాలపై అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతిరోజు హాజరయ్యేలా చూడాలని, ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఇంకా కళాశాలలు 90 నుండి 100 రోజుల వరకు కొనసాగనున్నాయని, దీనికి ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తరగతుల్లో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారు ఉత్తీర్ణత సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. 100శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, ఇంటర్ ఫలితాల్లో జిల్లా మొదటి స్థానం సాధించే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సాగునీరు అందించాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** యాసంగికి రైతులకు సాగు నీరు అందించాలని ముత్తారం మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి కోరారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి గుండారం రిజర్వాయర్ ద్వారా ముత్తారం మండలం శుక్రవారంపేట చింతల చెరువులోకి సాగు నీరు విడుదల చేయాలని, అక్కడి నుంచి చివరి ఆయకట్టు అడవి శ్రీరాంపూర్ వరకు నీరు విడుదల చేస్తే తద్వారా చెరువులు, కుంటలు నిండి రైతన్న యాసంగి పంటకు నారు మడులు సాగు చేసుకుంటారని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రైతులు యాసంగి పంటకు సాగు నీరు విడుదల చేస్తారో... లేదో... అనే సందిగ్ధంలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే యాసంగి పంటకు సాగునీరు విడుదలచేయాలని మాజీ ఎంపిపి కోరారు.

## లంచం ఇవ్వటం ... తీసుకోవటం నేరం

### అవినీతి వ్యతిరేక వారోత్సవాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి :** లంచం ఇవ్వటం తీసుకోవడం నేరమని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. మ ంగళ వారం జిల్లా ఐడిఒసిలోని కలెక్టర్ ఛా ంబర్‌లో అవినీతి వ్యతిరేక వారోత్సవాల వాల్ పోస్టర్లను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హ న్మ ంతు ఆవిష్కరించి మాట్లాడారు. లంచం ఇ వ్వటం తీసుకోవటం నేరమన్నారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే టోల్‌ఫ్రీ నెంబర్ 10 4కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎసిబిడిఎస్‌పి శేఖర్‌గౌడ్, ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులపై పట్టింపు ఏది..?

### మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్



**ప్రజాపక్షం/సారంగాపూర్‌ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ గురుకుల పాఠశాలలో మంగళవారం తాజా మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ సందర్శించి విద్యార్థుల వసతులు పరిసరాలు, భోజన వసతులను అలాగే విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు, మాజీ సింగిల్ విండో చైర్మన్ సాగి సత్యం రావు, మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, బైరి మల్లేశం, నవీన్, శ్రీను, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/బోధన్‌ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాల అభ్యున్నతికి అంకిత భావంతో పని చేస్తుందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు త కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని నిర్మించవాల్సిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు వసతి గృహ సముదాయం కోసం బెల్లాల్ గ్రామ సమీపంలోని మధుమలాంచ డిగ్రీ కళాశాల స్థలాన్ని పరిశీలించారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం 66లక్షల రూపాయాలతో చేపట్టనున్న నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం శిథిలావస్థలకు చేరిన ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. బోధన్ జిల్లా ఆస్పత్రి అదనపు గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో వైద్యాధికారులతో సమావేశమై ఆస్పత్రిలో వైద్యుల ఖాళీలు మౌళిక సదుపాయాల కల్పనపై చర్చించారు. ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాప్ నర్సుల పోస్టులను వెంటనే భర్తీ అయ్యే చూడాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. శిథిలావస్థకు చేరిన బోధన్ మున్సిపల్ కార్యాలయ భవనం స్థలంలోనే త్వరలోనే నాలుగు కోట్ల రూపాయాల వ్యయంతో నూతన భవనం నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. రైతులకు ప్రభుత్వం 21వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేసిందన్నారు. వరి పంటకు మద్ధతు ధరతో పాటు సన్నాలకు రూ.500 వరకు బోనస్ మాఫీ చేసిందని అన్నారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్నాలకు రూ.500 బోనస్ చెల్లించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, మున్సిపల్ ఛైర్ పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ సంధ్య దాము, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతిరెడ్డి, రాజిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, తహసీల్దార్ విఠల్, ఎంపీడీవో బాల గంగాధర్, ఎంపీఓ మధుకర్, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర రావు, నరేందర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, శరత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ డైవర్షన్‌లు పాటించి పోలీసులకు సహకరించాలి

### రామగుండం సిపి శ్రీనివాస్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లిలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా కార్యక్రమాలు చేపడ్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలు శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. అదేవిధంగా సీఎం పర్యటన క్రమంలో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య కలగకూడదని అందరి సౌకర్యార్థం ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్స్ ఏర్పాటు చేసినట్లు రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సీఎం పర్యటన ముగింపు వరకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనదారులు, ప్రయాణికులు ఇతర ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ డైవర్షన్‌లు ఇలా ఉన్నాయి... ** రామగుండం నుంచి కరీంనగర్ వైపు వెళ్లు అన్ని వాహనాలు ధర్మారం ఎక్స్ రోడ్(బసంత్‌నగర్) ద్వారా కుక్కలగూడూర్, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా వెళ్లాలి. ** మంథని వైపు నుంచి కరీంనగర్ వైపు వెళ్లు భారీ వాహనాలు అప్పన్నపేట, ధర్మారం క్రాస్‌రోడ్(బసంత్ నగర్) ద్వారా కుక్కలగూడూర్, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా వెళ్లాలి. ** మంథని వైపు నుంచి కరీంనగర్ వైపు వెళ్లు 4 వీలర్లు అప్పన్నపేట నుంచి ఎడమ వైపు తీసుకుని బొంపల్లి, దొంగతుర్తి, ధర్మారం, చొప్పదండి ద్వారా వెళ్లాలి. ** కరీంనగర్ నుంచి రామగుండం, మంథని వైపు వెళ్లు భారీ వాహనాలు ముగ్ధుంపూర్ క్రాస్ రోడ్ నుంచి కరీంనగర్‌లక్సెట్టిపేట రోడ్ ద్వారా చొప్పదండి, ధర్మారం, రాజారాంపల్లి వద్ద కుడివైపు తీసుకుని కుక్కలగూడూర్, ధర్మారం క్రాస్‌రోడ్ ద్వారా రాజీవ్ రహదారి(కరీంనగర్‌రామగుండం)కు చేరుకుని వెళ్లాలి. ** కరీంనగర్ నుంచి పెద్దపల్లి, రామగుండం వైపు వచ్చే 4 వీలర్‌లు సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ క్రాస్‌రోడ్ నుంచి నారాయణపూర్, కొదురుపాక, నిమ్మనపల్లి, పెద్దపల్లి సాగర్ రోడ్, జూనియర్ కాలేజ్ రోడ్(ఎంబి గార్డెన్ రోడ్), అయ్యప్ప జంక్షన్ ద్వారా వెళ్లాలని సీపీ కోరారు.

# సిఎంకు వినతి పత్రం ఇచ్చే అవకాశం కల్పించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** తమ సమస్యలపై సిఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని తాజా మాజీ సర్పంచుల జెఎసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి అక్కెనపల్లి కరుణాకర్ కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా కన్నవెన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొండా వెంకటేష్, ఉపాధ్యక్షులుగా నూనె కుమార్, కార్యదర్శిగా కొండవెన ఓదెలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజా మాజీ సర్పంచ్లకు రావలసిన పెండింగ్ బిల్లులు చెల్లించే విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్యం చేస్తూ, సర్పంచుల ఉద్యమాన్ని అనిచివేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షంలో పక్షంలో మాట్లాడిన మాటలు నేడు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపల్లి పర్యటనలో సర్పంచ్ లకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై స్పష్టమైన ప్రకటన చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ అంజయ్య, సలహాదారులు కిందే గంగాధర్, జిల్లా కార్యదర్శి ఉన్నల లక్ష్మ ణ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మహేందర్,పెద్దపెల్లి జిల్లాలో ఎరుకల తిరుపతమ్మరవి, కనవేన కొమురయ్య, రొడ్డ మమతశ్రీనివాస్, ఎర్రం సదానందం, గాదం స్రవంతిశ్రీనివాస్, సిద్ధ రాజయ్య, అలుగువెల్లి స్వరూపవీరారెడ్డి పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### * అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం / ధర్మపురి :** వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. మండలంలోని నేరేల్ల, రాజారం, మగ్గిడి గారమాల్లో చేపడుతున్న వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోళ్లు ఎలా కొనసాగుతున్నాయని ఇంత వరకు ఎన్ని క్వింటాళ్లు కొనుగోలు చేశారు, ఎంత లిఫ్టింగ్ చేశారు. కేంద్రాల్లో రైతులకు ఎమైనా సమస్యలు ఉన్నాయా అంటూ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రైతులు తెచ్చిన వరి ధాన్యంలో 17శాతం మ్యాచర్ వచ్చేలా చూసుకోవాలని ఏ గ్రేడ్ 2320 రూ.లు కాగా, సాధారణ రకానికి 2300 రూ.లు ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ చైతన్య, రైతులు ఉన్నారు.

## రేపు జిల్లాకు ఇంచార్జి మంత్రి రాక

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** జిల్లా కేంద్రానికి 5న గురువారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్నారు. ఉదయం కామారెడ్డి జిల్లాలోని పలు కార్యక్రమాలలో పాల్గొననున్న మంత్రి మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించే సమీక్షలో పాల్గొని జిల్లా మున్సిపల్ కార్యాలయంలో తాగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనుల కోసం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొననున్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ బోధన అందించాలి

### -వర్ని కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యాధికారి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ బోధన అందించాలని విద్యాధికారి రవికుమార్ అన్నారు. మంగళవారం వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తనిఖీ చేసి అధ్యాపకుల బోధనను పరిశీలించారు. ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులతో సమావేశమై మాట్లాడారు. 202425 కు రానున్న వార్షిక పరీక్షలకు అధ్యాపకులు ప్రణాళికబద్ధంగా బోధన చేసి మంచి ఉత్తీర్ణత ఫలితాలను సాధించేలా చూడాలని ఆదేశించారు. రాబోయే ఇంటర్ ప్రయోగ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయటంతో పాటు విద్యార్జనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించటంతో పాటు, ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వ కలాశాలలో పేద, బడుగు, బలహీన, మైనార్టీ విద్యార్థులు అభ్యసిస్తున్నారని, మంచి విద్యాబోధన జరగాలని ఆదేశించారు. కళాశాలలో లైబ్రరీ, సైన్స్ ల్యాబ్‌ల నిర్వహణ కోసం నిధులు సమకూర్చటం జరుగుతుందన్నారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కళాశాలకు సమయ పాలన పాటించటంతో పాటు ఆలస్యంగా వచ్చిన అధ్యాపకు లు సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశం లో ప్రిన్సిపాల్ కల్పనతో పాటు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నా రు.

## అకాల వర్షం.. తడిసిన ధాన్యం

**ప్రజాపక్షం/ముత్తారం :** అకాల వర్షాలతో ధాన్యం రైతులు ఆగమవుతున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో పలు గ్రామాల్లో రెండు రోజుల నుండి కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయిపోయాయి.ఆరుగాల కష్టాన్ని కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడ్డారు.మండల కేంద్రంతోపాటు, ఓడేడు, పారుపల్లి, అడవి శ్రీరాంపూర్ గ్రామాలతోపాటు తదితర గ్రామాలలో రైతులు ఆరబోసిన ధాన్యం వర్షానికి సల్పంగా తడిసిపోయింది. కళ్లెదుటే అకస్మాత్తుగా వచ్చిన వర్షానికి ఇన్ని రోజులుగా ఆరబెట్టిన వరి ధాన్యం మ్యాచర్ వచ్చిన సమయంలో కురిసిన వర్షానికి ధాన్యం మరిచిపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు.కొంతమంది రైతులు ముందస్తుగా అప్రమత్తమై టార్పాలిన్ కవర్లను ధాన్యంపై కప్పి కాపాడుకోగా మరికొంత మంది రైతులు సమయానికి ధాన్యం రాశుల వద్దకు చేరుకోకపోవడంతో.. వరి ధాన్యం తడిసి ముద్దైంది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## విద్యార్థి జశ్విత్ మృతిపై న్యాయం చేయండి



**ప్రజాపక్షం/బోధన్‌ :** జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థి జశ్విత్ మృతిపై న్యాయం చేయాలని విద్యార్థి బంధువులు బోధన్ ఎంఎల్‌ఏ సుదర్శన్ రెడ్డి కి వినతి పత్రం అందచేశారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఏరియా ఆస్పత్రికి వచ్చిన ఎంఎల్‌ఏ సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లను జశ్విత్ బంధువులు కలిశారు. కాకతీయ పాఠశాల విద్యార్థి మృతిపై తమకు ఎటువంటి నిజాలను పాఠశాల యాజమాన్యం వివరించడం లేదని వివరించారు. జశ్విత్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ఎంఎల్‌ఏ ను కలెక్టర్‌ను వారు కోరారు.

## నిర్మల్ ఆర్టీసీ డిపోలో వన భోజన మహోత్సవాలు..

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** నిర్మల్ ఆర్టీసీ డిపోలో డిసెంబర్ 3,4 తేదీలు మంగళ,బుధ వారం రోజుల్లో ఘనంగా వన భోజనాలు నిర్వహిస్తున్నట్లు డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు.డిపోలో పనిచేస్తున్న అన్ని వర్గాల ఉద్యోగులు కార్మికులు విడతల వారిగా డిపో అధికారుల సూచనల మేరకు కార్తీక మాసం వనభోజన కార్యక్రమములో పాల్గొన్నాలని తను సూచించారు.ఆర్టీసీ సిబ్బంది ప్రతినిత్యం తమ విధుల్లో ఊపిరి సల్పని విధంగా అలసట అనుకోకుండా ప్రయాణికులతో ఎంతో ఓర్పు నేర్పుతో వారి మనసులు గెలుచుకుంటూ నిర్వీరంగా విధులు నిర్వహించే సిబ్బందికి ఒక రోజయినా అందరితో కలిసి ఆనందంగా గడిపెందుకు ఆర్టీసీ యాజమాన్యం సహకారముతో వన భోజనాలు రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి వివరించారు.వన భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఉద్యోగులు సిబ్బంది ఏక కాలంలో పాల్గొనడం సాధ్యం కానందున రెండు రోజులు వనభోజన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో సిబ్బంది వారి భాగస్వామిని తీసుకొచ్చి భోజనం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగస్థులచే ఆటలు పాటలు పాడించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ చే ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగస్తులకు ప్రశంషా పత్రాలు అందజేశారు.కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్,అసిస్టెంట్ ఇంజనీర్ ఎం నవీన్ కుమార్ ఉద్యోగస్థులు పాల్గొన్నారు.

## ఈనెల 10న గీతా జయంతి ఉత్సవాలు నిర్వహణ

**ప్రజాపక్షం /మంచిర్యాల టౌన్ :** భగవద్గీత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 10వ తేదీన మంచిర్యాల భగవద్గీత అధ్యయన మండలి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాటు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం చైర్మన్ గోనె శ్యాంసుందర్రావు తెలిపారు. గీతా జయంతి ఉత్సవాలలో భాగంగా ప్రసిద్ధ గాయకులు, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎల్వి గంగాధర్ శాస్త్రి హాజరు కారున్నారని, ఈ సందర్భంగా వారు గీతా సందేశం భక్తులకు అందజేస్తారని వివరించారు. అదేవిధంగా గీతాచార్యులకు, భగవద్గీత పోటీ విజేతలకు బహుమతి ప్రధానం కూడా చేస్తారని కావున పెద్ద ఎత్తున విద్యార్థి విద్యార్థులు హాజరుకావాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో భావిభారత నిర్మాణంలో భాగస్వాములు కావలసిన విద్యార్థులు విదేశీ సంస్కృతికి ఆకర్షితులు కావడం, చెడు అలవాట్లకు బానిసలు అవుతున్న తరుణంలో వారిని సన్మార్గం వైపు నడిపించాలని ఉద్దేశంతో ప్రపంచానికి దశాదిశా చూపిన భగవద్గీతను విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావాలని ఉద్దేశంతో అందరికీ అర్థమయ్యే విధంగా తెలుపాలని లక్ష్యంతో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఈనెల 10 11 వ తేదీలలో నిర్వహించే గీత జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత అధ్యయనమండలి సభ్యులు కటకం హరీష్, మాదంశెట్టి సత్యనారాయణ, డాక్టర్ కండే కృష్ణ, ద్రాక్షపల్లి చంద్రశేఖర్, డాక్టర్ జి.కృష్ణారెడ్డి, చందూరి ప్రభాకర్, చందూరి పురుషోత్తం, చిలువేరు శ్రీనివాస్, దత్తాత్రేయ బువ్వ , డాక్టర్ బద్రి నారాయణ, మల్లారెడ్డి, విశ్వేశ్వర శర్మ, వెంకట్రావు పాల్గొన్నారు

## శ్రీకాంతా చారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన శరీరాన్ని అగ్నికి ఆహుతి చేసి ప్రాణాలర్పించిన శ్రీకాంత్ చారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) ఐక్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని దడ పుట్టించిన తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతిని మంగళవారం జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు తూమోజు సురేష్ చారి, రాష్ట్ర నాయకుడు శ్రీమంతుల వేణుగోపాల్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆశయాల కోసం అమరుడైన శ్రీకాంత్ చారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి గౌరవం దక్కకపోవడం బాధాకరమన్నారు. జిల్లా కేంద్రంలో శ్రీకాంత్ చారికి గుర్తుగా కాంస్య విగ్రహానికి స్థలం కేటాయించి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బట్టుపెల్లి అశోక్ చారి, శ్రీరామోజు వెంకటయ్య, నల్గొండ తిరుపతి చారి, కస్తూరి రమేష్, తిరుపతి చారి, శ్రీనివాస్ చారి, తూమోజు సాయి, జి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** ఆడపడుచుల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతగానో భరోసానిస్తుందని సిర్పూర్ ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ఎంఎల్‌సి దండే విఠల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని, అర్హులైన ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఆర్. శ్రీనివాస్, మండల అభివృద్ధి శాఖ అధికారి సత్యనారాయణ, ఎఒ గిరీషన్, బిజెపి మండల అధ్యక్షులు శంకర్, సత్యనారాయణ, నానయ్య, అశోక్, అశోక్ ఆర్య, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాలను బలోపేతం చేసిన కామ్రేడ్ బాల మల్లేష్




**ప్రజాపక్షం/ రామకృష్ణాపూర్:** ప్రజా సంఘాలను బలోపేతం చేసిన కామ్రేడ్ నక్క బాలమల్లేష్ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రామకృష్ణపూర్ పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్ అవేదన వ్యక్తంచేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ కార్యకర్తగా పని చేసి అంచలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి ప్రజాసంఘాల బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, రంగారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి, బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నో సేవలు చేశారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం, భూమిలేని వారికి భూములు పంచడంతో పాటు ఇండ్లను ఇప్పించిన ఘనత బాల మల్లేష్ కి దక్కిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు పౌల్, వెంకటస్వామి, రాయలింగ్, గురవయ్య, సత్యనారాయణ, మొండి, రవీందర్ పాల్గొన్నారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ నస్పూర్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 6వ తేదీ నుండి జరుగనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. మీసేవలో స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత తేదీలలో వైద్య పరీక్షల నిమిత్తం హాజరు కావాలని, నూతన ధృవపత్రం, కాలపరిమితి ముగిసిన ధృవపత్రం పున: రుద్దరణ కొరకు అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 6వ తేదీన మూగ, చెవుడు (50), 11, 16, 20, 28 తేదీలలో శారీరక వికలాంగులు ఆర్థో (70), 17న మానసిక వికలాంగులు (50), 19న కంటి చూపు (40) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకొని వెయిటింగ్ లిస్టో ముందు ఉన్న వారి మొబైల్ నంబర్కు సదరం క్యాంపుకు రావలసిన తేదీ మెసేజ్ వస్తుందని, వారు మాత్రమే ఆయా తేదీలలో సకాలంలో శిబిరానికి సంబంధిత పత్రాలతో హాజరు కావాలని, కాలపరిమితి ముగిసిన వారు రెన్యువల్ కొరకు మీసేవలో స్లాట్ బుక్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎమ్మెల్యే అభిమానుల సంబరాలు..



**ప్రజాపక్షం/నేరడిగొండ:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బోథ్ అసెంబ్లీ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుపోందిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా అనిల్ జాదవ్ యువ సైన్యం, అభిమానుల అధ్వర్యంలో మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి అక్షరాల 100 కోట్ల రూపాయలతో మారు మూల గ్రామాలకు బీటీ రోడ్లు, నూతన పాఠశాల భావనలు, గ్రామాలకు సీసీ రోడ్లు డ్రైనేజీలు, విధి దీపాలు(హైమాష్ లైట్),చెక్ డ్యాములు, సవారీ బంగ్లా సెడ్డులు, ఎన్నో అభివృద్ధి పనులు సంవత్సరం కాలంగా చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు.

## యువతులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** జిల్లాలోని యువతులకు టాస్క్ ఆధ్వర్యంలో 30 రోజుల పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు టాస్క్ జిల్లా మేనేజర్ సాయికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు దీనికి అర్హులని, ఆసక్తి ఉన్న వారు ఈ నెల (4వ తేదీ) నేటి నుండి 10వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని వైటిసి సెంటర్(పాత కలెక్టరేట్) కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9502786438, 9603430181 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు

## సింగరేణిలో యాక్టింగ్ ఉద్యోగులకు ప్రమోషన్లు

**ప్రజాపక్షం/కాసిపేట :** మందమర్రి ఏరియా కాసిపేట 2 గని యందు ఫస్ట్ షిఫ్ట్ లో 202425 సంవత్సరానికి గాను పలు విభాగాలలో యాక్టింగ్ చేసిన ఉద్యోగులకు ప్రమోషన్ ఆర్డర్ కాపీలను మంగళవారం గని మేనేజర్ జి. లక్ష్మి నారాయణ అందజేశారు. కేటగిరిల వారీగా కోల్ కట్టర్ 16, సపోర్ట్ మాన్ 12, హాలర్ ఆపరేటర్, అండర్ గ్రౌండ్ 12, ట్రామర్ సర్ఫేస్ 2, లైన్మెన్ 2, పంప్ ఆపరేటర్ 6, బిట్ షార్ప్ 2, టబ్బు రిపేరింగ్ మజ్దూర్ అండర్ గ్రౌండ్ 1, సర్ఫేస్ 2 మొత్తం 73 మంది ఉద్యోగులు ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా గని మేనేజర్ జి.లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ప్రమోషన్ పొందిన ఉద్యోగులు, అదే ఉత్సాహంతో రక్షణతో కూడిన పని విధానాలను పాటిస్తూ, నిర్ణిత ఉత్పత్తి సాధించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్, ఇతర అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా 2కె రన్

**ప్రజాపక్షం/బెల్లంపల్లి:** తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో మంగళవారం 2కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సుభిక్షమైన పాలన అందించడం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. 2కె రన్ పాత మున్సిపల్ కార్యాలయం నుండి కాంటా చౌరస్తా వరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంఇఒ పోచయ్య, కౌన్సిల్, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది, ఆర్‌పిలు, అంగన్‌వాడిలు, ఆశా వర్కర్లు, పలు పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే రైతురాజ్యం సాధ్యమవుతుంది..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నిర్మల్ రూరల్ మండలం మేడిపల్లి గ్రామ రైతు వేదికలో మంగళవారం రైతు పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ రైతులకు పదేళ్ళలో బీఆర్ఎస్ పార్టీ చేయని మేలు,పది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ చేసి చూపిందని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ అమలు చేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని తెలిపారు.రైతలు పండించిన సన్న రకం బియ్యానికి 500 రూపాయలు బోనస్ అందిస్తున్నదని తెలిపారు.తెలంగాణకు భారీగా అప్పులు ఉన్నప్పటికీ రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు విమర్శించిన సరికాదని పేర్కొన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు తో నిర్మల్,సారంగాపూర్,మార్కెట్ కమిటీ చైర్మన్‌లు సోమ భీమ్ రెడ్డి,అబ్దుల్ హది,రామేశ్వర్ రెడ్డి,సోనియా సంతోష్,మామడ ఎంపీపీ జైసింగ్ రాజేశ్వర్ రెడ్డి,మాల్లారెడ్డి,ఆయా మండలాల అధ్యక్షులు,కుంట వేణుగోపాల్,వోడ్నాల రాజేశ్వర్,ఇంద్రకరణ్ రెడ్డి,మధుకర్ రెడ్డి,సాగర్ రెడ్డి,నాయకులు ఈటల శ్రీనివాస్,వోస రాజేశ్వర్ అతీక్ అహ్మద్,వాజిద్,అహ్మద్,సభ కలీం మజర్,మహిళా నాయకురాలు వాణి రెడ్డి,చిన్ను,అజహరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో పనులు చేపట్టాలి

-సిద్ధాపూర్ రిజర్వాయర్ ఆనకట్టల పరిశీలన

-ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** :నాణ్యతతో పనులు చేపట్టాలని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం వర్ని మండలం సిద్ధాపూర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న సిద్ధాపూర్ రిజర్వాయర్ నాలుగు ఆనకట్టల నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సిద్ధాపూర్ రిజర్వాయర్ 258 కోట్ల వ్యయంతో ఒక టీఎంసీ కెపాసిటీతో నిర్మిస్తున్నామని, నిర్మాణ పనులు త్వరితంగా పూర్తి కావలని సూచించారు. 24 గంటలు నిర్మాణ పనులు షిఫ్టుల వారిగా జరిపించాలని, నాలుగు ఆనకట్టల నిర్మాణ పనులను మరింత వేగంగా జరిపించాలని ఎక్కువ యంత్రాంగం తెప్పించి మరింత వేగంగా రాత్రింబవళ్లు పనులు చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఇరిగేషన్ అధికారులు, ఇంజనీర్లు 24 గంటలు అందుబాటులో ఉంటూ, నిర్మాణ పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. పనులు వేగంగా జరిపించటంతో పాటు నాణ్యత లోపం లేకుండా చూడాలని సూచంచారు. రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని నిత్యం పర్యవేక్షిస్తూ ఉంటానని, వచ్చే వానకాలం నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సిద్ధాపూర్ రిజర్వాయర్ నా ఆశయం. ఈ ప్రాంతంలోని 14,000 ఎకరాల మెట్ట భూములకు పుష్కలంగా సాగునీరందాలి, ఆర్థికంగా రైతులు స్థిరపడాలని నా కల అన్నారు. ఈయన వెంట నాయకులు, అధికారులున్నారు.

## పదవీ విరమణ పొందిన హోంగార్డు ఆర్.రాజయ్య

వీడ్కోలు పలికిన సిపి అభిషేక్ మొహంతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి**:కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని హుజురాబాద్ ట్రాఫిక్ విభాగంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఆర్.రాజయ్య దాదాపు 30 సంవత్సరాలు పోలీస్‌శాఖలో సేవలందించి మంగళవారం పదవీ విరమణ పొందారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి చేతుల మీదుగా పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. పూలమాల వేసి శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో రిజర్వు ఇన్స్‌పెక్టర్ మోడెం సురేష్, హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** : ధర్పల్లి మండలం రామడ్గు గ్రామంలో సోమవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ నెం. టిఎస్16యుసి2733ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్సై రామకృష్ణ తెలిపారు. రెవెన్యూ అధికారుల అనుమతితో ఇసుక తరలించాలని అలా కాకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మంగళ్పాహాడ్‌లో వ్యక్తి అదృశ్యం

**ప్రజాపక్షం/ఎడపల్లి**:ఎడపల్లి మండలం మంగళ్పాహాడ్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గత నెల 19వ తేది నుంచి కనబడటం లేదని ఆ వ్యక్తి భార్య ఫిర్యాదు చేసినట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళ్పాహాడ్ కు చెందిన దోగాం నరేందర్(47) అనే వ్యక్తి గత నెల 19న ప్రైవేట్ హాస్టల్ లో పని నిమిత్తం బయటకు వెళ్లిన తన భర్త తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వాకబు చేసిన వివరాలు లభించకపోవడంతో దేగాం నరేందర్ భార్య దేగాం లక్ష్మి మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## తెలంగాణ త్యాగధనుడు శ్రీకాంతాచారి..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని వదిలిన త్యాగశీలి శ్రీకాంతచారి అని సెస్ డైరక్టర్ వర్సకృష్ణహరి అన్నారు.మంగళవారం వర్థంతి సందర్భంగా ఆయన శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తెలంగాణ ఆవిర్భవం అణిచివేత,కేసీఆర్ అరెస్టును సహించలేక పెట్రోలు పోసుకుని ప్రాణాలు అర్పించిన శ్రీకాంతచారి ఆత్మబలిదానం చేసుకున్నారని చెప్పారు.చీటిలక్ష్మ ణ్‌రావు కార్యలయంలో మీసం రాజం,పర్శరాం గౌడ్,గంద్రమనేని సుధాకర్‌రావు,ఎడ్ల లక్ష్మ ణ్,ఎనుగందుల నర్సింహులు,శివ రామకృష్ణ,జుబైర్,కార్యకర్తలు ఉన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్,రిమాండ్ తరలింపు




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్** : జగిత్యాల రూరల్ గ ంజాయిని అమ్ముతున్న నిందితుడిని అరెస్టు చేసిన జగిత్యా ల రూరల్ పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల ప్ర కారం విలసాగరపు అధిత్యానంద్ తండ్రి రవి గ్రామం లచ్చక్కపేట సారంగాపూర్ మండలం అనే వ్యక్తిని మంగళవా రం రోజున గంజాయిని అమ్ముతున్నాడు తగు సమాచారం మేరకు అరెస్టు చేసి అతని వద్ద నుండి గంజాయి, బైక్ మ రియు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, తదనంతరం ఇట్టి వ్యక్తిని కోర్టు లో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినారు. ఇదే కేసులో మరో ముగ్గురు వ్యక్తులు బొడ్డుపెల్లి రితిక్ గ్రామం నగునూర్, నగేష్ గ్రామం ఇంద్రవెల్లి మరియు గణేష్ గ్రామం హస్నాబాద్ పరారీలో కలరు. జగిత్యాల ఎస్పి అశోక్ కుమార్ ఆదేశానుసారం గంజాయి మరియు డ్రగ్ రహిత జిల్లా గా చేయు కార్యక్రమంలో భాగంగా, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పైన వారి నడవడిక పైన ప్రత్యేక శ్రద్ధ చూపగలరు. అంతేకాకుండా గ్రామాలలో యువత మరియు ఎవరైనా గంజాయిని సేవించినట్లయితే అట్టి విషయాన్ని పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వగలరని కోరుతున్నారు. ఇట్టి కేసు విషయంలో జగిత్యాల రూరల్ సీఐ, జగిత్యాల రూరల్ ఎస్సై మరియు కానిస్టేబుల్స్ శ్రీను, గంగాధర్, మోహన్ లను జగిత్యాల డిఎస్‌పిరఘు చందర్ అభినందించారు.

## మధ్యాహ్న భోజన నిర్వహణపై శ్రద్ధ చూపాలి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట కాంప్లెక్స్ పరిధిలో మంగళవారం మధ్యాహ్న భోజన నిర్వాహకులతో ఎంఈఓ తిరుపతిరెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనాన్ని నాణ్యతగా, రుచిగా తయారు చేసి విద్యార్థులకు అందించాలన్నారు. వంటకు ఉపయోగించే సామాగ్రి నిల్వ చేయడంలో జాగ్రత్త వహించాలన్నారు. వంట సామాగ్రి మంచినూనె, చింతపండు, కారం వంటి పదార్థాలు ఎగ్‌మార్క్ కలిగిన ప్యాకింగ్ చేసిన వాటిని ఉపయోగించాలన్నారు. కాలపరిమితి మించిన సరుకులు వంటకు ఉపయోగిస్తే విద్యార్థులు అనారోగ్యం బారిన పడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.వెంకట్‌రాంరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు జోసెఫ్, మోడల్‌స్కూల్ హెచ్ఎం సంధ్యారాణి, సీఆర్‌పీ బి.శ్రీధర్‌కుమార్, కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నాయకుడికి పద్మశాలి జిల్లా సంఘం సన్మానం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి**:తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మాజీ ఎంపిపి వాసాల రమేష్ అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకుని వచ్చిన సంధర్భాన్ని పురస్కరించుకుని కొత్తపల్లిలోని వారి నివాసంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెతుకు సత్యం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. 40 రోజుల పాటు అమెరికాలో పర్యటించి రావడం సంతోషంగా ఉందని జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం అన్నారు. రాష్ట్ర వ్యవహారాల కమిటీ చైర్మన్‌గా రాబోయే స్థానిక ఎన్నికల్లో జిల్లాలో పద్మశాలి కులస్తులు రాజకీయంగా చైతన్యవంతం, బలోపేతం దిశగా కృషి చేస్తామన్నారు. అనంతరం విదేశీ పర్యటనలు ముగించుకుని వచ్చిన వాసాల రమేష్‌కు జిల్లా పద్మశాలి సంఘం, పట్టణ యువజన సంఘాలు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, ప్రధాన కార్యదర్శి వొల్లాల కృషి హరి, కోశాధికారి అల్స భద్రయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి వొడ్నాల రవఈందర్, ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు, గౌరవ అధ్యక్షుడు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిమల్ల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు స్వర్గం నర్సయ్య, గడ్డం వెంకటేశం, దీకొండ లక్ష్మి నారాయణ, చిలక నరసప్ప, వేముల చంద్రశేఖర్, జిల్లా నాయకులు వంగర రవీందర్,గోపి కృష్ణ తదితరులున్నారు.

## ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

✻ కలెక్టర్ బి. సత్యప్రసాద్.

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం** : ప్రయిమరీ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో 20లక్షలతో నిర్మిస్తున్న ప్రయిమరీ హెల్త్ సబ్ సెంటర్ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పనులలో వేగం పెంచి త్వరితగతిన నెల రోజుల్లో పూర్తి చేయాలని, అధికారులకు సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహశీల్దార్ జి. ప్రసాద్, అధికారులు తదితరులు ఉన్నారు.

## 7న ఆటోల బంద్

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్** :ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 7న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటో, మోటార్ల బంద్ పిలుపులో భాగంగా ఆటో యూనియన్ల జెఎసి ఆధ్వర్యంలో ఎన్ఆర్ భవన్‌లో బంద్ పోస్టర్లను ఆవిష్కరించినట్లు ఎఐటియుసి, సిఐటియు, బిఆర్‌టియు, ఐఎఫ్‌టియు, ఆటో యూనియన్ల బాధ్యులు ఎం.సుధాకర్, హన్మాండ్లు, రాములు, శ్రీనివాస్, శివకుమార్, గంగాధర్‌లు మాట్లాడారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఆటో డ్రైవర్ల జీవనం జీవనోపాధి అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆటోడ్రైవర్లకు ఇచ్చిన ఏఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.15వేల ఆర్థిక సాయం అమలు చేయాలన్నారు. ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.10లక్షలు చొప్పున పరిహారం ప్రకటించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఆటో, క్యాబ్ డ్రైవర్లు రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ల నాయకులు సాయిలు, జబ్బర్, విఠల్, మోయిన్, సాయికుమార్, సయ్యద్ రఫీయొద్దీన్, అబ్దుల్ ముజీబ్, మారుతి, నబీ, షేక్ అక్లాస్, సల్మాన్‌ఖాన్, సోహెల్, మోహన్ పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ అధ్యాపకురాలికి డాక్టరేట్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి**:కరీంనగర్ అల్ఫోర్స్ ఇన్స్టిట్యూట ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్‌లో ప్రిన్సిపాల్ విధులు నిర్వహిస్తున్న బాలసాని శ్రీనిత మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామ సమీపాన గల చైతన్య డిమ్ టూ బి యూనివర్సిటీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగంలో కంప్యూటేషనల్ ట్రీట్మెంట్, డైనమిక్స్ ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ ఇన్ మైక్రోపోలార్ ఫ్లూయిడ్ ఫ్లో అనే అంశంపై ఆచార్య సుందర్రాం, ఎండి.శంషోద్దీన్‌ల పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించారు. దీనికి గాను డాక్టరేట్‌ను చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారిని సాత్వికరెడ్డి అందజేశారు. ఈ సంధర్భాన్ని పురస్కరించుకుని అల్ఫోర్స్ విద్యాసంస్థలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ శ్రీనితను అభినందించారు. విధులు నిర్వహిస్తూనే డాక్టరేట్ సాధన కొరకు అహర్నిషలు కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అల్ఫోర్స్‌లో పనిచేసే అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

## బిసి విద్యార్థి సంఘం నగర అధ్యక్షుడిగా తిరుమల సుమంత్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి**:బిసి విధ్యార్థి సంఘం కరీంనగర్ నగర అధ్యక్షుడిగా తిరుమల సుమంత్‌ను నియమిస్తూ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, ర్యాగ అరుణ్ బాబు, విధ్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట తంగెల్లప్లి రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేశం పటేల్‌ల ఆదేశాల మేరకు బుధవారం బిసి విధ్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేష్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన నగర అధ్యక్షుడిగా నియమితులైన తిరుమల సుమంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు జాతీయ అధ్యక్షులు, నాయకులు, రాష్ట్ర అధ్యక్షులకు, ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో విధ్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలు చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని తెలిపారు

## డిసెంబర్ 4న ధర్నా

**ప్రజాపక్షం/ఇల్లందకుంటః**సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెయం) ఆధ్వర్యంలో డిసెంబర్ 4న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము పిలుపునిచ్చారు. మండలంతో పాటు జిల్లాలోని వివిధ మండలాల గ్రామాల నుంచి కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. 2011 చట్టం ప్రకారం కౌలు రైతులకు లోన్ ఎలిజబుల్ కార్డులు ఇవ్వాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో బాగంగా కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా, పంటల బీమా, రుణ సౌకర్యం, రుణమాఫీ కల్పించాలన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**ప్రజాపక్షం/కరీంనగర్ః**సరికొత్త హంగులతో కొత్తరూపు సంతరించుకున్న కళాభారతి ప్రారంభోత్సవం సంధర్భంగా మంగళవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, రైతే రాజు నాటక ప్రదర్శన అలరించాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక చొరవతో మూతబడిన కళాభారతిని ఆధునీకరించారు. మంగళవారం ఉదయం ప్రారంభోత్సవం జరగగా సాయంత్రం వేళ సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. రైతే రాజు నాటక ప్రదర్శన అందరినీ ఆలోచించేలా చేసింది. అడిషినల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, అడిషినల్ కమిషనర్ స్వరూపారాణి, యాదగిరి, కృపాదానం, పాఠశాల విధ్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/శంకరపట్నంః**మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి 15వ వర్ధంతి సంధర్భంగా శంకరపట్నం మండలం కేశవపట్నంలో విశ్వబ్రాహ్మణులు, తెలంగాణ ఉద్యమకారులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం అమరుడయ్యాడని పేర్కొన్నారు. ఆయన విగ్రహాన్ని కేశవపట్నంలో ఏర్పాటు చేసేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కులగణన సర్వేలో పంచవృత్తులైన విశ్వబ్రాహ్మణ కులస్తులుగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు తాటికొండ సదానందం ఉద్యమకారుల జిల్లా ఫోరం అధికార ప్రతినిధి రాసమల్ల శ్రీనివాస్, రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి, మైనార్టీ సంఘ నాయకుడు అఫ్జల్, కృష్ణ, రమేష్, దేవరాజు, రవీంద్రచారి, రాజు, సంతోష్, లింగమూర్తి, శ్రీనివాస్, బాబన్న తదితరులున్నారు.

# విద్యార్థులను రాజకీయాల్లో వాడుకుంటున్నారని ఫిర్యాదు చేయడం విడ్డూరం

### అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి వెంటనే క్షమాపణ చెప్పాలి

### ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షుడు దొగ్గలి శ్రీధర్




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః**ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో విధ్యార్థులు ఇష్టపూర్వకంగా నృత్యాలు చేస్తే రాజకీయాల్లో వారిని వాడుకుంటున్నారంటూ బిఆర్ఎస్ నాయకులు డీఈవోకు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని ఆర్టిఐ (సమాచార హక్కు విజ్ఞాన సమితి) రాష్ట్ర అధ్యక్షుడు దొగ్గలి శ్రీధర్ దుయ్యబట్టారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల చెలగాటం ఆడటమే కాకుండా స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకుండా ఇబ్బందుల పాలు చేసిందన్నారు. మండుటెండలో మంత్రులు వస్తున్న సమయంలో విధ్యార్థులతో నృత్యాలు చేపిస్తూ తాగడానికి మంచినీళ్లు ఇవ్వకుండా ఎండలో నిలబెట్టారని, దీనికి తోడు కొందరు రాజకీయ నాయకులతో సంబంధం ఉన్న వ్యక్తులు మంత్రుల మెప్పు పొందేందుకు స్కూల్ సమయంలో విధ్యార్థులను తీసుకువచ్చి ప్లకార్డులు ఇచ్చి మంత్రులు వచ్చే వరకు ఎండలో నిలబెట్టిన సంఘటనలున్నాయన్నారు. అప్పటి ఐటి శాఖ మంత్రి తనయుడు విధ్యార్థులతో ముత్యాలు చేయించిన విషయం అందరికీ తెలుసన్నారు. ఇవన్నీ ప్రశ్నించిన వారిపై కేసులే సమాధానమయ్యాయని వాపోయారు. ఈ క్రమంలో ఆదివారం సెలవు రోజు నాలుగు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి బైక్ ర్యాలీతో పాటు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తే పిల్లలు తమ తల్లిదండ్రులతో ఇష్టపూర్వకంగా వచ్చి వారి నృత్య ప్రదర్శనలిచ్చారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు పిల్లలను వాడుకుంటున్నారని డీఈవోకు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత పదేళ్ల అధికారంలో ఉండి పాఠశాల విధ్యార్థులతో బిఆర్ఎస్ చేసింది సమంజసమేనా? అని ప్రశ్నించారు. వెంటనే అల్ఫోర్స్ అధినేత డా.ఊకంటి నరేందర్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## లా డే సందర్భంగా సీనియర్ న్యాయవాదులకు సన్మానం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః**న్యాయవాదుల దినోత్సవాన్ని పురస్కరించుకుని టిపిసిసి జాయింట్ కన్వీనర్ భూక్యా రజనీష్, కరంనగర్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లెపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల మీటింగ్ హాల్‌లో న్యాయవాద వృత్తిలో 35 సంవత్సరాలు పైబడిన సీనియర్ న్యాయవాదులు గులాబీల మల్లారెడ్డి పటేల్, మారోజు రామకృష్ణచారి, మెట్ట అనిల్ కుమార్, డి.మల్లయ్య, కుసుంబా కృష్ణ రావు, కొరివి వేణుగోపాల్‌లను శాలువా బొకేలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల కాంగ్రెస్ లీగల్ సెల్ మీడియా కన్వీనర్‌గా నియమితులైన కొత్త ప్రకాష్‌ను శాలువా, బొకేతో సన్మానించారు. ఈ సంధర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ న్యాయవాది వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. జూనియర్ న్యాయవాదులు కేసుల విషయంలో డౌట్‌లు ఉంటే సీనియర్‌ల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. డబ్బులే ముఖ్యం కాదన్నారు. ఎంత సీనియర్ అయినా నిత్య విధ్యార్థి అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ బాధ్యులు వి.కృష్ణ, కె.శంకర్, శ్రీకాంత్, పర్లపెల్లి వేణుగోపాల్, లక్ష్మణ్‌రావు, చక్రధర్, ప్రభాకర్, ఆంజనేయులు తదితరులున్నారు.

## ప్రజాదరణ చూడలేకనే ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిపై విమర్శలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః**ఎమ్మెల్సీ అభ్యర్థిగా అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే కొంతమంది ఆయనపై, విద్యాసంస్థలపై విమర్శలు చేస్తున్నారని, చెల్లని రూపాయి కోసం విమర్శలు చేయడం మానుకోవాలని తెలంగాణ బిసి విధ్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేష్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూడలేకనే కొంతమంది టీవీలలో, పేపర్లలో కనబడాలని పనిగట్టుకుని విమర్శలు చేయడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వంలో విధ్యార్థులను రోడ్లపై, ముఖ్యమంత్రులకు, మంత్రులకు స్వాగతం తెలిపేందుకు రోడ్డుకు ఇరువైపులా టిఆర్ఎస్ జెండాలు పట్టుకుని నిలబెట్టిన రోజులు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఆదివారం విద్యాసంస్థలకు సెలవు కావడంతో విధ్యార్థులు స్వచ్ఛందంగా తమ ఇండ్ల నుంచి కార్యక్రమానికి హాజరైనప్పటికీ విమర్శలు చేయడమేమిటని ప్రశ్నించారు. విమర్శలు చేసే ముందు ఎదుటి వ్యక్తి స్థాయిని చూసి మాట్లాడడం నేర్చుకోవాలన్నారు. విధ్యార్థులు అభిమానంతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపడితే దానిని సైతం రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రాజకీయాలలోకి విధ్యార్థులను తీసుకురావొద్దని మరోసారి హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో శివ సాయి, విశాల్, అక్షయ్, హర్ష పాల్గొన్నారు.

## రిజర్వాయర్ నుంచి నీటి విడుదలకు ఎమ్మెల్యేకు వినతి



**ప్రజాపక్షం/గంగాధరః**నారాయణపూర్ రిజర్వాయర్ ఎడమ కాలువ నుంచి నీటి విడుదల ద్వారా మూడు మండలాల గ్రామాల వ్యవసాయ పంటలకు నీరు అందించాలని కోరుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు రైతులు వినతి పత్రం సమర్పించారు. ఎడమకాలువ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల, గంగాధర మండలాలలో పది గ్రామాల వ్యవసాయ రైతులకు సంబంధించిన వరి నాట్లు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. యాసంగి పంటకు తప్పకుండా వ్యవసాయాధారంగా జీవిస్తున్న రైతులకు సరైన సమయంలో నీరు అందించి ఆదుకోవాలని కోరారు. చొప్పదండి నియోజకవర్గ రైతుల వ్యవసాయ భూములకు నీరందించి నిత్యం రైతు సంబరాలు జరుపుకునే విధంగా చూడాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో రైతులు బూరుగు గంగన్న, కదారి మల్లేశం, కంబ్ల రాజమల్లు, గడికొప్పుల తిరుపతి, బండారి గట్టయ్య, కంబల్ల బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ సూచనలు పాటించి అధిక దిగుబడి పొందాలి

**ప్రజాపక్షం/కొత్తపల్లిః**రైతులు వ్యవసాయ శాఖ అందిచే సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడి పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాగ్యలక్ష్మి అన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని కొత్తపల్లి మండలం చింతకుంట రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రబీ పంట కాలానికి గాను వరి నారుమడి పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో దృశ్య శ్రవణ మాద్యమం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివిజన్ ఏడిఏ రణదీర్ కుమార్, వ్యవసాయ అధికారి ఎం.కృష్ణ, ఎఈవోలు రాము, రాజేంద్ర ప్రసాద్, రైతులున్నారు.

## పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కొత్తపల్లిః**కరీంనగర్ రూరల్ మండలంలో ఈ నెల 5న నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలంలోని గోపాల్‌పూర్, చెర్ల బూత్కూర్, తాహెర్ కొండాపూర్ గ్రామాలలో కోరుట్ల పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పశువులకు గర్భకోశ సమస్యలు ఉన్న ఆవులు, గేదెలకు ఇతర సమస్యలున్న పశువులు అన్నింటికీ చికిత్సలు అందించబడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి సిపి ప్రశంస

**ప్రజాపక్షం/రామడుగుః**ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 27వ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని పూణేలో జరిగిన కరాటే పోటీల్లో మండల కేంద్రానికి చెందిన జిట్టవేని రేవంత్ (6వ) అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించాడు. ఈ సంధర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, కరాటే గ్రాండ్ మాస్టర్ కె.వసంత్‌కుమార్, కరాటే కోచ్ క్యాస రాజశేఖర్, ఉచిత కరాటే శిక్షణ నిర్వాహకులు నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక న్యాయం సామాజిక సేవ చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షుడు జెట్టిపల్లి అనిల్ కుమార్ అభినందించారు.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/శంకరపట్నంః**శంకరపట్నం మండలం కేశవపట్నం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం బాల్య వివాహాలపై ఐసిడిఎస్ అధికారులు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు వద్దు అన్నారు. అమ్మాయిలు 18 ఏళ్లు , అబ్బాయిలకు 21 ఏళ్లు నిండితేనే వివాహాలు చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలతో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ శాంత, ఐడిసిఎస్ సూపర్‌వైజర్ స్రవంతి, ఐసిపిఎస్ అధికారి రమేష్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/చొప్పదండిః**నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, చొప్పదండి పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ జడ్పిటిసి దుంపల మోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలపూరి శ్రీకాంత్, వెల్మ రఘుపతి రెడ్డి, మండల మల్లేశం, గుర్రం రమేష్, రాములు, లక్ష్మారెడ్డి, రాజయ్య, కనుకయ్య, కళ్యాణపు శ్రీనివాస్, సత్తయ్య, ఐలేందర్, అనిల్, వెంకటేష్, అంజయ్య తదితరులున్నారు.